



19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 25 డిసెంబర్ 2025 పేజీలు 11




# దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా కొడంగల్

## నూతన సర్పంచ్‌లకు సన్మాన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 24):** కొడంగల్‌ను దేశంలోనే మాడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కొడంగల్, మద్దూర్, కోస్గి, దుద్యాల్, కొత్తపల్లి, గుండుమాల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్‌లకు బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ చైర్మన్‌లు పాల్గొన్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల సర్పంచ్‌లను సీఎం రేవంత్‌రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ ఎన్నికలప్పుడే పార్టీలు, పంతాలు..ఎన్నికలు ముగిశాయి ఇక పార్టీలు, పంతాలు లేవన్నారు. అభివృద్ధిలో పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని పోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గంలో ఎవరిపై వివక్ష చూపొద్దని, చిన్న, చిన్న సమస్యలు ఉంటే పక్కన పెట్టాలన్నారు. గ్రామ కక్ష్యలకు తావు లేకుండా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు. మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు అందిస్తానన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులకు ఇవి అదనంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీపై ప్రజల్లో నమ్మకం

- కలిసికట్టుగా పనిచేద్దాం
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- బీజేపీ సర్పంచులకు సన్మాన కార్యక్రమం





**చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 24):** ప్రజల్లో బీజేపీపై నమ్మకం పెరిగిందని, కలిసికట్టుగా పనిచేస్తే విజయం సాధిస్తామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో బుధవారం అసెంబ్లీ స్థాయిలో బీజేపీ తరపున నూతనంగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు శ్రీలక్ష్మివెంకటేశ్వర

మిగతా 2లో

# రోడ్డు భద్రతే లక్ష్యం

## ప్రజల ప్రాణాలే ప్రభుత్వ ప్రాధాన్యం

- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్






# జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

- వార్షిక మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీస్నేహా మెహ్రా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24):** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ జిల్లా ప్రజల భద్రత కోసం కీలక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సైబర్ నేరాలు తగ్గించే దిశగా కూడా పోలీస్ శాఖ కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా వెల్లడించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2025 సంవత్సరం జిల్లా పోలీస్ వార్షిక నివేదికను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గత 2024 ఏడాది కంటే 2025 సంవత్సరంలో

మిగతా 2లో

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేరికలు



**షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)** షాబాద్ మండలంలోని రుద్రారం గ్రామంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేన భీంభరత్ ఆధ్వర్యంలో

మిగతా 2లో

# బీజేపీపై ప్రజల్లో నమ్మకం

**మొదటిపేజీ తరువాయి...**

స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ముఖ్యఅతిథులుగా హాజరై వారిని శాలువలు, పూలమాలలతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని దివాళ తీయించాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పథకంలో కేంద్ర నిధులు ఉన్నాయని, ప్రతి ఏడాది ప్రతి కుటుంబానికి పథకాల రూపంలో రూ.1లక్ష కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీపై దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. కేంద్రం ప్రభుత్వం నుంచి రూ.25వేల కోట్ల రివిజినల్ రింగ్ రోడ్డు, వెయ్యి కోట్లతో నేవి రాడార్ తీసుకొచ్చిన ప్రచారం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఖజానా లేన్నందునే రూ.3వేల కోట్ల కోసం పంచాయతీ ఎన్నికలు నిర్వహించారని తెలిపారు. కేంద్రం నుంచి ప్రతి పంచాయతీకి రూ.23లక్షలు రానున్నాయన్నారు. గత సర్పంచులు అప్పుల పాలు, ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులే అధికంగా వస్తున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చాలేదని, గాంధీ పేరుతో దోచుకుతిన్నారని మండిపడ్డారు. కొత్త ఉపాధి హామీ పథకం తెచ్చి 125రోజులకు పెంచి రూ.300 ఉపాధి కూలీ ఇస్తున్న ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. బీజేపీ తరపున గెలుపొందిన సర్పంచులకు రూ.10లక్షలు



ఇస్తానని తెలిపారు. పార్లమెంట్ పరిధిలో గుంతలను పూడ్చేందుకు డంబార్ మిషన్ నెల రోజుల్లో పంపిస్తానని, బీజేపీ సర్పంచులు, నాయకులు గుంతలను పూడ్చి గ్రామస్తుల ఇబ్బందులను తీర్చాలని తెలిపారు. గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 7అసెంబ్లీ స్థానాలను గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్‌లో బీజేపీ తప్పక గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**బీజేపీని బలోపేతం చేయాలి :మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**

బీజేపీ గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రధాని మోడీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని పథకాల్లో 70శాతం నిధులు కేంద్ర ప్రభుత్వానివేనన్నారు. పుట్టిన గడ్డకు, హిందూ ధర్మం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. నవసమాజ నిర్మాణంలో సర్పంచులు కీలకపాత్ర పోషించాలన్నారు. పిలిస్తే పలికే నాయకుడు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అని తెలిపారు. వంద పడకల ఆసుపత్రి వారం రోజుల్లో పనులు జరగకుంటే అమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణాగౌడ్, వెంకట్‌రాంరెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు జయశంకర్, శర్వలింగం, కుంచం శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ, మహేందర్, సామ మాణిక్యరెడ్డి, సామ కృష్ణారెడ్డి, కృష్ణ, ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**మొదటిపేజీ తరువాయి...**

రుద్రారం బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బండ స్వర్ణలత సతీష్ యాదవ్,విష్ణువర్ధన్ రెడ్డి, కావలి రమేష్ లతో పాటు 100 మంది బి.ఆర్.ఎస్ కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై బలమైన నమ్మకం చేకూరిందని, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి ఇతర పార్టీలలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ సతీష్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మలి మానయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశ్వక్ అలీ, రామ్ రెడ్డి, మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు కర్రే శాంతమ్మ యాదయ్య (హైతాబాద్), ఈగ ప్రభాకర్ రెడ్డి (అంతారం), కుమ్మరి లావణ్య చెన్నయ్య (సంకపల్లి గూడా) సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంజీవరెడ్డి,శ్రీరామ్ రెడ్డి, నాయకులు సుభాష్ రెడ్డి ,కిషోర్,భార్గవ్ రామ్, పెంటారెడ్డి, బాలకృష్ణారెడ్డి, జహంగీర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,నూతన ఉపసర్పంచులు,వార్డు సభ్యులు మరియు రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం

## ప్రజల ప్రాణాలే ప్రభుత్వ ప్రాధాన్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్ 24):** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రవాణా శాఖ అధికారులతో జూమ్ ద్వారా బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జనవరి నెలలో నిర్వహించనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.




ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘనపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ మరింత పటిష్టంగా అమలు కావాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు రమేష్, చంద్రశేఖర్, శివలింగయ్య, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు (డీటీసీలు), మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు (ఎంవీఐలు), అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు (ఏఎంవీఐలు), ఆర్టీఏ సభ్యులు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి సమావేశంలో పాల్గొని, జిల్లాలో రోడ్డు భద్రత కోసం చేపడుతున్న చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిస్థితులపై వివరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేసి, ప్రమాదాల రహిత సమాజం దిశగా ముందుకు సాగాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

**మొదటిపేజీ తరువాయి...**

స్వల్పంగా 3.31 శాతం నేరాలు పెరిగాయని వెల్లడించారు. 2024 సంవత్సరంలో (నవంబర్ నెల వరకు) నమోదైన కేసుల మొత్తం సంఖ్య 3,691 కాగా, ప్రస్తుత సంవత్సరం 2025లో ఇప్పటి వరకు మొత్తం 3,813 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరం (2024)తో పోల్చితే నేరాల రేటు స్వల్పంగా పెరిగింది. 2024లో ఇదే కాలంతో పోల్చితే 2025 నవంబర్ వరకు మొత్తం 122 కేసులు పెరిగాయని వెల్లడించారు. ఈ ఏడాది వార్షిక నివేదిక ప్రకారం చూస్తే ఆర్థిక లావాదేవీల కోసం జరిగిన హత్యా కేసులు గత ఏడాది కేవలం ఒకటి మాత్రమే నమోదు కాగా, ఈ ఏది 4 కేసులు నమోదయ్యాయి. ఇతర హత్యాకేసులు గత ఏడాది 22 నమోదు కాగా,ఈ ఏడాది 25 కేసులు నమోదు అయ్యాయి. అందులో 24 కేసులలో నిందితులను అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది. గత ఏడాది 64 అత్యాచారం కేసులు నమోదు అయితే, ఈ ఏడాది 63 కేసులు నమోదు అయ్యాయి. ఈ 63 కేసుల్లోనూ నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపి, వంద శాతం కేసుల పరిష్కారం చూపించారు. ఇక 2024 సంవత్సరంతో పోల్చితే, ప్రస్తుత సంవత్సరంలో తీవ్రమైన కేసుల నమోదు స్వల్పంగా మొత్తం 05 తీవ్రమైన కేసులు పెరగడం జరిగింది. 2025వ సంవత్సరంలో జనవరి, జూలై మాసాలలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలను వికారాబాద్ పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం కోసం ఒక్కో సబ్ ఇన్స్పెక్టర్, నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లతో కూడిన మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పక్కా ప్రణాళిక, అవిశ్రాంత క్షేత్రస్థాయి పని, సమన్వయ ప్రయత్నాలతో వికారాబాద్ పోలీసులు మొత్తం 39 ఎఫ్.ఐ.ఆర్ లను నమోదు చేసి, 284 మంది బాలురు, 27 మంది బాలికలు 311 మంది పిల్లలను విజయవంతంగా రక్షించారు. అలాగే జిల్లా షీ టీమ్ పోలీసులు ప్రజల్లో అవగాహన కల్పించడానికి, మహిళలపై జరుగుతున్న నేరాలను తగ్గించడానికి జిల్లావ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో డయల్ 100, మహిళలపై నేరాలు, ఎన్.డి.పి.ఎస్ చట్టంపై చురుకుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అద్భుతమైన నిబద్ధత, విస్తృతమైన చేరువతో, వివిధ ప్రాంతాలలో ఈ ఏడాది మొత్తం 224 అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా జిల్లాలోని మహిళలు, మైనర్ బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎంతో శ్రద్ధతో పనిచేస్తోంది. నివారణ, అవగాహనపై ప్రత్యేక దృష్టి సారించి, ఈ విభాగం పాఠశాలలు, కళాశాలల్లో విజయవంతంగా 152 అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. అదేవిధంగా ఎస్పి మాట్లాడుతూ... 25 సంవత్సరంలో మొత్తంగా 45 ముఖ్యమైన బందోబస్తు విధులు నిర్వహించబడగా, అందుకోసం 3358 మంది అధికారులు సిబ్బందిని మోహరించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రక్క ప్రణాళికతతో, పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారంతో అలాగే ఇతర శాఖల అధికారుల సహకారంతో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఈమధ్యే గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా డిఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, దానయ్యలు పాల్గొన్నారు.

# ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్ లక్ష్యం

- మంచి వాతావరణంలో వేడుకలు జరగాలి
- డ్రగ్స్‌పై ఉక్కుపాదంమైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు
- ఔట్‌డోర్ ఈవెంట్లలో డీజేకు అనుమతి లేదు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పబ్‌లు, బార్‌లు, రెస్టారెంట్లు, ఫామ్ హౌస్‌లు, వైన్ షాపులు, ఈవెంట్ ఆర్గనైజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీసీపీలు, అదనపు డీసీపీలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఒక్క ప్రమాదం కూడా జరగకూడదు:

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, “నూతన సంవత్సర వేడుకలు ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్‌గా జరగాలి. ఒక్క ప్రమాదం కూడా జరగకూడదు. ఒక్క ప్రాణం కూడా పోకూడదు. భూమిపై రక్తం చిందకూడదు” అని అన్నారు.శాంతి భద్రతల కోసం ప్రత్యేక ఏర్పాట్లున్యూ ఇయర్ వేడుకల్లో ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్, ఎస్ఓటి, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు పూర్తి స్థాయిలో విధుల్లో ఉంటాయని స్పష్టం చేశారు.

ఔట్‌డోర్ ఈవెంట్లపై ఆంక్షలు:

ఔట్‌డోర్ కార్యక్రమాలు జరిగే ప్రదేశాల్లో డీజే బాక్సులకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు తెలిపారు. ఈవెంట్లలో నిర్ణయించిన పరిమితికి మించి ప్రేక్షకులను అనుమతించరాదని, మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ప్రత్యేక నిఘా కొనసాగిస్తాయని వెల్లడించారు.

డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం:

నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని, నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

మద్యం విక్రయాలపై కఠిన నిబంధనలు:

పబ్‌లు, బార్‌లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వాహనాల పార్కింగ్‌కు సరైన ఏర్పాట్లు చేయాలని, పబ్‌లు, రెస్టారెంట్ల పరిసరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.

ఫామ్ హౌస్‌లకూ నియమ నిబంధనలు:

నగర శివార్లలోని ఫామ్ హౌస్‌లలో నిర్వహించే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, ఎలాంటి డ్రగ్స్ వినియోగం జరగకూడదని, మహిళలతో అసభ్యకర నృత్య కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు.

డ్రంకెన్ డ్రైవింగ్‌పై కట్టుదిట్టమైన చర్యలు:

రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి యువకులు అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా నిర్దేశిత సమయం వరకు ఫ్లై ఓవర్లను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి ఐపీఎస్, ఎల్‌బీ నగర్ డీసీపీ అనురాధ ఐపీఎస్, మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ ఐపీఎస్, యాదాద్రి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్, ఎస్ఓటి డీసీపీ రమణ రెడ్డి, డీసీపీ అడ్మిన్ ఇందిర, ఎస్‌బీ డీసీపీ జి. నరసింహారెడ్డి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషారాణి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్‌క్వార్టర్ శ్యామ్ సుందర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలి

- పారిశుద్ధ కార్మికులు అలసత్వం వహిస్తే సహించేది లేదు
- సర్పంచ్ యాదవ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః గ్రామం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలంటే పారిశుద్ధ్య కార్మికులే కీలకమని సర్పంచ్ యాదవ రెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పూడూర్ మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పడిన పాలకమండలి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాదవ రెడ్డి మాట్లాడుతూ..గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు గ్రామపంచాయతీ కార్మికులందరూ సమిష్టిగా విధులు నిర్వహించాలని అన్నారు.గ్రామంలో తాగునీరు, కరెంటు పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు.గ్రామంలోని ప్రధాన వీధులు మురుగు కాలువలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి మీ ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలో మాత్రమే వేయాలని అన్నారు.పట్టపగలు వీధి దీపాలు వెలిగిన,వేలాడుతున్న వైర్లు కనిపించిన,వంగి ఉన్న విద్యుత్ స్తంభాలు ఉంటే తమకు ఎందుకు అని అనుకోకుండా పంచాయతీ దృష్టికి సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని యువతకు పిలుపునిచ్చారు.గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమతా బుచ్చయ్య వార్డు నెంబర్లు కుమార్ ప్రదీప్ ప్రవీణ్ కుమార్ శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి నాగయ్య నాయకులు ప్రవీణ్ కుమార్ విట్టలయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న గట్టు మైసమ్మ గుట్ట వద్ద షాపుల నిర్వహణకు వేలం : ఈవో ఎల్. భాగ్యలక్ష్మి

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః ఘట్‌కేసర్ లోని గట్టు మైసమ్మ దేవాలయం వద్ద కొబ్బరికాయలు, పూజా సామాగ్రి షాపుల నిర్వహణ, శాకేయ మొక్కుబడులకు ఈనెల 27న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవాలయ ఈవో ఎల్. భాగ్యలక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయం వద్ద ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తామని జనవరి 1 2026 నుండి డిసెంబర్ 31 వరకు కాలపరిమితి ఉంటుందన్నారు. ఆసక్తి కలవారు పాల్గొనాలని ఆమె కోరారు.

# డ్రైనేజీ గుంతలతో ప్రమాదాల ముప్పు




మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ వార్డులో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి గుండా చేపట్టిన డ్రైనేజీ పనులను అర్ధాంతరంగా నిలిపివేయడంతో రహదారి అంతటా గుంతలు ఏర్పడి ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ వెంచర్‌కు అనుకూలంగా కొందరి మెప్పుకోసం అధికారులు, స్థానిక నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారని స్థానికుల ఆరోపణ. దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులను నిలిపివేయడంతో సమస్య మరింత తీవ్రమైందని తెలిపారు. ఫలితంగా నిత్య ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతూ ప్రమాదాల భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.డ్రైనేజీ పేరిట నిర్లక్ష్యంగా తవ్వకాలు చేయడంతో నల్లా కలెక్షన్ లైన్ తెగిపోయి తాగునీటి సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానిక ప్రజలు తెలిపారు. షాప్ యజమానులు, నివాస గృహాల వారు రోజువారీ అవసరాలకే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ కోసం తవ్విన కాలువలను వెంటనే పూడ్చి, రహదారిని పునరుద్ధరించడంతో పాటు నల్లా కలెక్షన్ వ్యవస్థను సరిచేయాలని స్థానికులు గట్టిగా కోరుతున్నారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన అంతారం గ్రామ సర్పంచ్ సువర్ణ ప్రభాకర్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః మండల పరిధిలోని అంతారం గ్రామ సర్పంచ్ సువర్ణ ప్రభాకర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను హైదరాబాద్ లోని అతని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వారిని అభినందించారు.గ్రామానికి సేవ చేసే భాగ్యం కలిగించిన ప్రజలకు సేవ చేయాలని ఆయన తెలిపారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్నారు. వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పారిశుద్ధ్య నివారణకు చర్యలు

కుల్కచర్ల ఉపసర్పంచ్ విజయ్ కుమార్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః గ్రామంలో నెలకొని ఉన్న పారిశుద్ధ్య నివారణకు చర్యలు చేపడతామని కుల్కచర్ల ఉపసర్పంచ్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కుల్కచర్లలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రకాష్, పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
4
గురువారం
25 డిసెంబర్ 2025

## ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)៖ మణికొండ మున్సిపల్‌లోని సర్కిల్‌లో సెక్రటేరియట్ కాలనీ, సాయిరాం కాలనీ కూడలి ప్రఖ్యాతి గాంచిన సంగతి తెలిసిందే. ఇక్కడ ఒకవైపు వైన్సు, హోటల్, బార్, పాన్ డబ్బాలు, ఇంకొవైపు హస్పటల్ రేణుకా ఎల్లమ్మ దేవాలయంతో పాటు చిరు వ్యాపారస్థులుతో పాటు విద్యుత్ సరఫరా చేసే కరెంటు పోల్స్ ఉండంతో తరుచూ ట్రాఫిక్ సమస్యలు అవుతున్నాయని మణికొండ మున్సిపల్ బిఆర్ ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, సినియర్ నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్ ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఏ.ఈ సంతోష్‌తో కలిసి ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సమస్య పరిష్కారం వైపు ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబురావు, చెరుకూరి బాలాజీ, బింధు, శ్రీధర్, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచే సి చంద్రాయన్‌పల్లిని అభివృద్ధి చేసుకుందాం

▶▶ ఉమ్మడి కలకొండ నుండి విడిపోయి ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటై యేండ్లు గడుస్తున్నా చంద్రాయన్‌పల్లి నేటికి సరైన అభివృద్ధికి నోచుకోలేదు
▶▶ గ్రామం నుండి సంద్రాల్లగడ్డతాండ, రెడ్డిపురం, వితాయిపల్లి, నల్లవారిపల్లి తదితర గ్రామాలు,తాండాల రహదారులన్ని బిటిగా మార్చేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో కృషి ▶▶ పార్టీలు, సంఘాలకతీతంగా చంద్రాయన్‌పల్లి సమగ్రాభివృద్ధికి పాలకవర్గం చేపట్టే కృషిలో ప్రతి ఒక్కరు భాగస్థులు కావాలి
▶▶ చంద్రాయన్‌పల్లి గ్రామాభివృద్ధిపై నూతన సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): మాడ్గుల మండలం ఉమ్మడి కలకొండ గ్రామ పంచా యతి నుండి విడిపోయి చంద్రాయన్‌పల్లి ప్రత్యేక గ్రామ పంచా యతిగా ఏర్పాటై యేండ్లు గడుస్తున్నా నేటికి సరైన అభివృద్ధికి నోచు కోలేక పోయిందని ఆ గ్రామ నూతన సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి అన్నారు. చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి పరిధిలోని వితాయిపల్లి గ్రామం మొదలు సంద్రాల్లగడ్డతాండ, తోడేలుగుండుతాండ, రెడ్డిపురం, నల్లవారిపల్లి గ్రామాలకు యేండ్ల కాలంగా సరైన రోడ్డు సౌకర్యం లేక రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో చంద్రాయన్‌పల్లి నుండి ఆయా గ్రామాలు, తాండాల రహదారులన్నింటిని బిటిరోడ్లుగా మార్చేందుకు శాయశక్తులా కృషిచేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులంతా ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సర్పంచ్ రాధరమేష్‌రెడ్డి బుధవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రజలంతా చంద్రాయన్‌పల్లి గ్రామాభివృద్ధిని కాంక్షించి ఈనెల 17న తనను గ్రామ ప్రథమపౌరురాలిగా ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని కాపాడుకుంటూ పంచాయతి పాలకవర్గసభ్యులు, ప్రజలు, స్థానిక నాయకులు, యువత, మాజీ ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలతో తమ గ్రామపంచాయతిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి వినూత్న సంక్షేమ, అభివృద్ధి పధకాలను సమర్ధవంతంగా అమలుచేస్తున్నదని, తమ గ్రామసమస్యలన్నింటిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలకు నివేదించి ప్రజాసమస్యల పరిష్కారానికి పాలకవర్గం కృషిచేస్తుందని వివరించారు. అంతేగాకుండ గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలందరికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ చంద్రాయన్‌పల్లిని సమస్యలు లేని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ రాధరమేష్‌రెడ్డి పేర్కొన్నారు.

# ముదిరాజ్ సర్పంచ్‌ల సన్మాన సభను విజయవంతం చేయాలి

★జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ అధ్యక్షులు దూస వెంకటేష్ ముదిరాజ్




కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 24): తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ అధ్యక్షులు దూస వెంకటేష్ ముదిరాజ్ కోరారు.బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ముదిరాజ్ సర్పంచ్‌ల సన్మాన సభ గోడ పత్రికను విడుదల చే శారు. తెలంగాణ ముదిరాజ్ కార్పోరేషన్ ఆద్వర్యంలో ఈ నెల 30న నగరంలోని రవీంద్రభారతిలో ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్యఅతిథులుగా మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజ్,ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పోరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు పాల్గొంటారని, ముదిరాజ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తలారి సతీష్, మండల నాయకులు ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, చెన్నకేశవులు ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వాల ద్వంద వైఖరి : కప్పాటి పాండురంగారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు24):

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరి చేస్తున్నాయని కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం ,షాద్‌నగర్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ చీమల రమేశ్,జాగృతి సీనియర్ నియోజకవర్గ నాయకులు చలసాని విష్ణుమూర్తి,నాగని ప్రకాశ్ తో కలసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...టిఅర్ఎస్ తెలంగాణ ఉద్యమ నినాదంలో నీళ్ళు, నిధులు, నియమకాలు అందులో 'నీళ్లు' మొదటి అంశం, పదేళ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం వెనక్కి తిరిగి చూస్తే దక్షిణ తెలంగాణకు గుండెకాయ వంటి 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి, జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదు బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేశామని చెప్పుకొనే బిఅర్ఎస్ పాలమూరు ప్రాజెక్టును మాత్రం పదేళ్లపాటు పాతరేశారని వారు మండి పడ్డారు. ఇప్పుడు నిద్రలేసిన బిఅర్ ఎస్ నాయకులు ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై అవలంబిస్తున్న విధానం వల్ల 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది అని మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ ఉనికికోసం మభ్యపెడుతున్నరని అన్నారు.బిఅర్ఎస్, బీజేపీతో ఉన్న స్నేహాన్ని కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, తెలంగాణ ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం ఒత్తిడి చేయలేదని అన్నారు.కేంద్రం పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఅర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పహాడీ షరీఫ్ ఎస్ఐ దయాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం తుక్కుగూడలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ మోసాల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్, గుర్తింపు దొంగతనం, సురక్షితమైన డిజిటల్ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, డిజిటల్ అరెస్టులు, గుర్తింపు దొంగతనం, సోషల్ మీడియా దుర్వినియోగం పట్ల ఆర్థిక మోసం వంటి వివిధ సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. అలాగే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తుల నుండి స్నేహితుల అభ్యర్థనలు, సందేశాలు లేదా వీడియో కాల్ లను అంగీకరించవద్దని ఎస్సై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ఓటీపీలు, పాస్ వర్డ్, బ్యాంకు వివరాలు, ఆధార్, పాన్ లేదా ఏదైనా ఇతర వ్యక్తిగత గుర్తింపు సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని తెలిపారు. అనుమానాస్పద లింకులు, క్యూఆర్ కోడ్, లేదా పాప్- అప్ ప్రకటనలపై క్లిక్ చేయకుండా ఉండాలని, ఆన్లైన్ మోసాల జరిగినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఈ కిడ్స్ రైమ్స్ పోటీలు..



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్, ( డిసెంబర్ 24 ):పట్టణంలోని నారాయణ స్కూల్‌లో విద్యార్థులకు ఈ కిడ్స్ రైమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహాంగా పలు రైమ్స్ చదివి వినిపించారు. అనంతరం పాఠశాల ఏజీఎం వెంకట్‌రెడ్డి చిన్నారులను అభినందించి మాట్లాడారు. ఇటువంటి పోటీలు పిల్లల్లో ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్‌డి సంగీత, ప్రిన్సిపల్ మాధవి, కోఆర్డినేటర్ మాదురి, వైస్ ప్రిన్సిపల్ అనసూయతోపాటు ఉపాధ్యాయ బృదం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన ఎలికట్ట సర్పంచ్ వాకిటి నవకిరణి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 24) : జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్‌ను ఎలికట్ట గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరణి, ఉప సర్పంచ్ అభినవ్‌లు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన సంధర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు మర్యాదపూర్వంగా కలిశారు. ఈసంధర్భంగా డిపిఓ సురేష్ మోహన్ వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి పాటు పడాలని, ప్రభుత్వ పరమైన సహాయ సహకారాలు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై తను సంప్రదించాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో చురుగ్గా ఉండాలని, గ్రామ అభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని ప్రజా సేవలో వారి మన్ననలు పొందాలని సూచించారు. ఆదర్శవంతమైన పాలన అందిచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తేజస్వీని, కాంగ్రెస్ యువ నాయకులు బుడ్డా నర్సింహా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)៖ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మణికొండ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్ కృపాకరం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, బిఆర్ఎస్ మనికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాళ పాల్గొని కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు సందేశం మార్గం మరియు శాంతి, ప్రేమ, సహనం, సేవ మన జీవితాలకు మార్గదర్శకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శైలజ, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, లక్ష్మిశ్రీ, ఉపేందర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, నరేందర్, గంగాధర్, రూపరెడ్డి, సంతోష్, పెంటారెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లను సన్మానం చేసిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః మండలంలోని గోక పస్లబాద్ గ్రామం లో బిఆర్ఎస్ నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను ఉప సర్పంచ్ లను వార్డ్ మెంబెర్స్ ను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సన్మానం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా గ్రామల్లో సమస్యలు ఎక్కడివి అక్కడే మిగిలిపోయాయి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి దే ఉంది అని అన్నారు. ఇప్పటికైనా రైతులకు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరారు. సర్పంచులు ఎవరు కూడా భయపడవద్దు వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. మీకు ఏ సమస్య వచ్చినా ఒక్క ఫోన్తో మీకు ఏ సమస్య వచ్చినా ఒక్క ఫోన్ చేస్తే మీ ముందల ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్.మాజీ వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి.మాజీ జడ్పీటీసీ పకిరప్ప.మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి.మాజీ ఎంపిటిసి కేశవరెడ్డి.మాజీ సర్పంచ్ శిరీష రమేష్.ఆశప్ప ముదిరాజ్.నర్సింలు.కోస్గి లక్ష్మప్ప.మారావోణీ దేవప్ప.వివిధ గ్రామ ల సర్పంచ్ లు.ఎంపిటిసి లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం

## పీఆర్టీయూటీఎస్ నూతన సంవత్సర కాలమాణి ఆవిష్కరణలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి






కీసర,మేజర్ న్యూస్(డిసెంబర్ 24)ఃపీఆర్టీయూటీఎస్ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమాణి ఆవిష్కరణ కార్యక్రమం కేసరిగిరి రామలింగేశ్వర స్వామి ఆలయం సన్నిధిలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామి వారికి పీఆర్టీయూటీఎస్ సంఘం ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కాలమాణిని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... పీఆర్టీయూటీఎస్ సంఘం పటిష్టంగా ఉన్నప్పుడే ఉపాధ్యాయుల సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందన్నారు. ప్రతి పీఆర్టీయూటీఎస్ కుటుంబ సభ్యుడు దృఢ సంకల్పంతో సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పరిష్కరించాల్సిన ప్రతి సమస్యను పీఆర్టీయూటీఎస్ ముందుండి సాధిస్తుందని, అవసరమైతే ఎలాంటి పోరాటాలకైనా వెనకాడబోమని స్పష్టం చేశారు.రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, పీఆర్టీయూటీఎస్ సంఘం ఉపాధ్యాయులకు శ్రీరామ రక్షలాంటిదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా క్యాలండర్తో పాటు 15 మండలాలకు సంబంధించిన క్యాలండర్లను ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ నర్సింహ రెడ్డి, పంచాయతీ రాజ్ పత్రిక ప్రధాన సంపాదకులు జగన్ మోహన్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణా రెడ్డి, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, సంపాదకీయ వర్గ సభ్యులు పిచ్చిరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలు, శాంతి సౌహార్ద్రాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆయన బుధవారం హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జన్మదినానికి ప్రతీకగా నిలిచే క్రిస్మస్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు ఎంతో పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు.యేసుక్రీస్తు కరుణామయుడు, దయామయుడుగా అందరి ఆరాధనలను అందుకున్న మహానుభావుడని తెలిపారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండాలని యేసుక్రీస్తు మానవాళికి బోధించారని గుర్తు చేశారు. ఈ విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ఆకాంక్షించిన జిల్లా కలెక్టర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్




కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 24): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. బుధవారం హైదరాబాద్లోని కాచిగూడలో జరిగిన రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ ప్రథమ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2010 కంటే ముందుగా నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, టెట్ పరీక్ష పెట్టడం సరైంది కాదన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. 2025 వేసవి సెలవుల్లో ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఈఎల్స్ మంజూర్ చేయాలన్నారు. పదో తరగతి పరీక్షలు 2025-2026 షెడ్యూల్ 33 రోజులు షెడ్యూల్ను సవరించి యథావిధిగా ప్రకటించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 కంటే ముందు 13, 14 డిసెంబరు 2025 రెండవ శని, ఆదివారాలు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సీసీఎల్స్ మంజూర్ చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షనర్ జీపీఎఫ్, టీఎస్జీఎల్ఐసీ నిధులు, సరెండర్ లీవ్లు లాంటి అన్నీ రకాల పెండింగ్ బిల్లులను మంజూర్ చేయాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాంట్రాబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. సమగ్ర శిక్షాభియాన్ ఉద్యోగులకు బేసిక్ పే కల్పిస్తూ రెగ్యులరైజ్ చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు.

# పాత కక్షలతో కోట్ పల్లి సర్పంచ్ భర్తపైన దాడి

▶▶ ఆరుగురు నిందితుల అరెస్ట్ ▶▶ ధారూర్ సిఐ రఘు రాములు




కోటపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః పాత కక్షలు, ఇటీవల జరిగిన ఎన్నికల ఓటమిని మనసులో పెట్టుకొని ఒక వ్యక్తిపై హత్యాప్రయత్నానికి పాల్పడిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ధారూర్ సీఐ రఘురాములు వెల్లడించారు. ఈ అఘాయిత్యానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... కోట్పల్లి గ్రామానికి చెందిన రుమల్ల సంగయ్యపై ఈ నెల 18వ తేదీ రాత్రి సుమారు 10:40 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు పథకం ప్రకారం దాడికి పాల్పడ్డారు. గతంలో ఉన్న గొడవలతో పాటు, ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాము ఓడిపోయామనే కక్షను పెంచుకున్న నిందితులు, సంగయ్యను ఎలాగైనా తంట తెంపాలని ఉద్దేశంతో ఈ దాడికి ఒడిగట్టి విచక్షణ రహితంగా కొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన సంగయ్య పరిస్థితిపై ఆయన భార్య బసమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. ఈ కేసులో ముమ్మర దర్యాప్తు జరిపి, నిందితులైన 1. మొహమ్మద్ షాకిర్, 2. ఆనేమ్ శివకుమార్, 3. మొహమ్మద్ అక్రమ్, 4. ఖురేషి అజ్మత్, 5. మొహమ్మద్ షాన్వాస్, 6. నక్కల బందయ్యలను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా కోట్పల్లి గ్రామానికి చెందిన వారిగానే గుర్తించారు. నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగింది. ఈ కేసుపైన ఉన్నత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు రివ్యూ చేయడం జరుగుతుందన్నారు. ఈ కేసులో ఇంకా లోతైన విచారణ జరుపుతున్నామన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిందితులపైనా రౌడీ సీట్ లు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినా, దాడులకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధారూర్ సీఐ రఘురాములు హెచ్చరించారు.

# వ్యాధుల నివారణకు నట్టల మందులు

## పాడి రైతులు నటల మందులను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ శ్రీనివాసరెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 24)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నట్టల నివారణతో మూగజీవులు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలన్న,బరువు పెరగాలన్న,నాణ్యమైన ఉన్నిని,మాంసాన్ని, అందజేయాలన్న నట్టల మందులను రైతులు సద్వినియం చేసుకోవాలని సూచించారు.గ్రామాలలోని పశువులు వ్యాధుల బారిన పడకుండా పశువైద్యాధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాలలో పశువైద్యాధికారులు ప్రతి మాసంలో రెండు పర్యాయాలు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ షఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేయడం హర్షనీయం



కొడంగల్, మేజర్న్యూస్ (డిసెంబరు 24): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేయడం హర్షనీయమని కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ గ్రామ వార్డు సభ్యుడు ఆర్.నాగప్ప బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ముగ్గురు సంతానం ఉండటంతో అవకాశం రాలేదన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేయడంతో పోటీ చేసేందుకు అవకాశం లభించిందన్నారు.

# కమ్యూనిటీహెల్త్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన డిఈ

ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)
పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను బుధవారం టి జి ఎం ఎస్ ఐ డి సి డి ఈ కోటయ్య నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా పనులను త్వరితగతిన పూర్తిచేసి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వివరించారు.



# ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

▶▶ రాచులూరు సర్పంచ్ తిరుగమల్ల సుమలత కృష్ణ ▶▶ గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్): ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని సర్పంచ్ తిరుగమల్ల సుమలతకృష్ణ తెలిపారు. బుధవారం కందుకూరు మండలం రాచూలూరు గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం సర్పంచ్, వార్డు సభ్యులను ప్రత్యేక అధికారి తహసీల్దార్ గోపాల్ ప్రమాణ స్వీకారం చేయించారు.సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో నెలకొన్న మంచినీటీ సమస్యను శాశ్వత పరిష్కారమయ్యే విధంగా ముందుకెళ్తానని, సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ సమ స్యలను నియోజ కవర్గం ఇంచార్జి కెఎల్ఆర్ సహకారంతో అధిక నిధులు తీసువచ్చి ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దంతోజు రాజ్య లక్ష్మి, భవాని స్వరూప, మరాఠి అండాలు, తిక్కల కృష్ణ, తిక్కల మాధవి, తాళ్ళ వెంకటేష్, పోతగాని రాఘువేందర్, గానుగుపేట శేఖర్, కొత్త శేఖర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



# టిజిఓ ఫోరమ్ జాయింట్ సెక్రెటరిగా బద్యానాథ్ చౌహాన్




మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర స్థాయి ఎన్నికలు ఈనెల 23న హైద్రాబాద్ నాంపల్లి టిజిఓ భవన్‌లో జరిగినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. టిజిఓస్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణల పర్యవేక్షణలో ఎన్నికల అధికారిగా కృష్ణయాదవ్, సహాయ ఎన్నికల అధికారిగా కె.రామారావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఎక్సైజ్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏకగ్రీవంగా సంఘం సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు బుధవారం ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులుగా టి.లక్ష్మణ్‌గౌడ్, ఎంపిఆర్ చంద్రశేఖరరావు, అసోసియేటివ్ సభ్యులు, కోశాధికారి, ఉపాధ్యక్షులు ఎన్నిక అయినట్లు తెలిపారు. ఇందులో భాగంగా తనను తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సి.ఐ బద్యానాథ్ చౌహాన్ వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అడిషనల్ కమీషనర్ ఖురేషి,, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ సురేష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఎన్నుకోబడిన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించినట్లు ఎక్సైజ్ సి.ఐ వివరించారు.

# గ్రామాభివృద్ధి కృషి చేయాలి

**-చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 24)ః గ్రామాభివృద్ధి కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేపీ మద్దతుదారులతో నాంచేరి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన పులుమామిడి ఆశోక్‌కుమార్ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... నాంచేరి గ్రామాభివృద్ధికి రూ.10లక్షలు ఎంపీ నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేదలకు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అమరేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు జయశంకర్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఈదమ్మ, మడేలయ్య దేవాలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

★విరాళదాత అయిన 11వ వార్డుసభ్యులు ముత్తి కృష్ణ, సర్పంచ్ బిక్షపతికి రజకసంఘం నాయకుల సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24):కడ్తాల్ గ్రామపంచాయతిలో నూతనంగా నిర్మించతలపెట్టిన ఈదమ్మ, మడేలయ్య దేవాలయ నిర్మాణానికి 11వ వార్డుసభ్యులు ముత్తి కృష్ణ లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు బుధవారం విరాళదాత ముత్తికృష్ణ, గ్రామసర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డిలను రజకసంఘం అధ్యక్షులు కృష్ణ, నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం నాయకులు వెంకటయ్య, నర్సింహ్మా, శంకర్, శేఖర్, సోమరాజు, వెంకటేష్, శేఖర్, కృష్ణ, నర్సింహ్మా, వీరయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు రవి మృతి బాధాకరం...

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్‌నగర్,మేజర్‌న్యూస్(డిసెంబర్ 24) :సీనియర్ జర్నలిస్టు రవి మృతి భాదాకరం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం సాక్షి జర్నలిస్టు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి పట్టణంలోని రతన్‌కాలనీలోని వారి నివాసంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఖాజాపాష, డివిజన్ అధ్యక్షులు రాఘువేంధర్‌గౌడ్, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, శ్రీశైలం, సీనియర్ జర్నలిస్టులు రంగనాథ్, జాకీర్‌తోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి రవి బౌతికాయాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. జర్నలిస్టు రవి ఎప్పుడు నవ్వుతూ పలకరించేవాడని, ఇప్పుడు మన మద్య లేడు అనే వార్తను జీర్ణించుకొలేక పోతున్నామని అన్నారు. ఆరోగ్యం పట్ల ఏ ఒక్కరూ అశ్రద్ధ చూపరాదని, మన నిర్లక్ష్యం మన కుటుంబానికి కన్నీరును మిగుల్చుతుందని సూచించారు. ప్రస్తుతం సమాజంలో కల్తీ రాజ్యమేలుతుందని యువత స్వీయ నియంత్రన ద్వార తమ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన అవరసరం ఉందని అన్నారు. రవితో తనకు ఎంతో అనుబంధం ఉందనిఏనాడు ఎలాంటివి ఆశిచకుండా విధి నిర్వహణలో అత్యంత నిజాయితీగా ముందుకు సాగాడని ప్రశంసించారు. రవి ఆత్మకు శాంతి కలగాలని అతని కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాధించాలని ఆకాక్షించారు.

మంచి మిత్రుడ్ని కొల్పోయాం... కేపీ

జర్నలిస్టు రవి మరణంతో తామంతా మంచి మిత్రుడ్ని కొల్పోయాం అని సీనియర్ జర్నిలిస్టు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాష కేపీ అన్నారు. రవి బౌతికకాయనికి స్థానిక ఫెడరేషన్ నాయకులతో కలిసి నివాళ్లర్పించారు. ఆరోగ్యం పట్ల ఆజాగ్రత్త చూపడం వల్లే మన మద్య రవి లేడని, ఆరోగ్యం పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపిన ఈ రోజు ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదని అన్నారు. మంచి మిత్రుడు స్వచ్ఛమైన సహచరుడు అని వృత్తిలో స్వచ్ఛతతో నిండిన వ్యక్తి సోలీపూర్ రవి అని అతని మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని ఆవేధన వ్యక్తం చేశారు. అతడు మనతో లేకున్న అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నరేందర్‌గౌడ్, రాజశేఖర్, రాకేష్, రఘునందన్, శేఖర్, ప్రవీణ్‌యాదవ్, కాంగ్రెస్ పట్టణ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, బస్వం, శ్రీనివాస్‌యాదవ్, యాదగిరియాదవ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డంపింగ్ యార్డు ఏర్పాటుకు శ్రీకారం



కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 24): మండల కేంద్రంలో నూతన డంపింగ్ యార్డు ఏర్పాటుకు బుధవారం కొందుర్గు నూతన సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గతంలో రెండు డంపింగ్ యార్డులను ఏర్పాటు చేశారని, మొదటి డంపింగ్ యార్డు రేకులు గాలికి ఎగిరిపోవడంతో, రెండో డంపింగ్ యార్డును స్కాన్ పరిశ్రమ వెనకాల ఉన్న స్థలంలో ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఆ స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు కేటాయించారని, అందువల్ల నూతన డంపింగ్ యార్డు ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు ప్రస్తుతం 20 గుంటల స్థలాన్ని చూయించినట్లు ఆయన తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని 11వ వార్డులో పేరుకుపోయిన చెత్తను గ్రామ పంచాయితీ సిబ్బందిచే తొలగింపచేశారు. మండల కేంద్రంలోని 12వ వార్డులో విద్యుత్ సౌకర్యం లేకుండా ఉంటున్న మతంకాడి శ్యామలమ్మ ఇంటికి సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ సి చంద్రశేఖర్‌లు తమ స్వంత ఖర్చులతో విద్యుత్ మీటర్‌ను ఏర్పాటు చేయించి, శ్యామలమ్మ ఇంట్లో వెలుగులు నింపారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శి సురేఖ, వార్డు సభ్యులు శ్రీను, శ్రీకాంత్, కె ప్రవీణ్, వెంకటేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ని సవరించాలి

- ఏడు పరీక్ష పేపర్లకు 33 రోజులెందుకు
- ఒక్కో పరీక్షకు మూడు నాలుగు రోజుల గ్యాప్ తో విద్యార్థులపై ఒత్తిడి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



తాండూరు మేజర్ న్యూస్ ( డిసెంబర్ 24):పదో తరగతి వార్షిక పరీక్షలను నెల రోజులకు పైగా నిర్వహించడం సరి అయింది కాదని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు ఈ మేరకు రాజ్ కుమార్ ఒక ప్రకటన విడుదలచేశారు, 14 మార్చి 2026 నుండి పరీక్షలు జరుగుతున్నాయి 16 ఏప్రిల్ న ముగుస్తాయి ఏడు పేపర్లకు పరీక్షలు నిర్వహిస్తుండగా దాదాపు నెలరోజుల పాటు జరుగుతాయి ఈసారి ఒక్కొక్క పరీక్షకు మూడు నుంచి ఐదు రోజుల గ్యాప్ ఇచ్చారు దీంతో పది రోజుల్లో ముగియవలసిన పరీక్షలు నెల రోజులకు చేరాయి పరీక్ష పరీక్షకు మధ్య సెలవులు అధికంగా ఇవ్వడంతో లాభం కన్నా నష్టమే ఎక్కువ జరుగుతుందని రాజ్ కుమార్ అన్నారు ఇదే విషయాన్ని రాష్ట్రంలో ఇంటలెక్చువల్, ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయపడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని అదేవిధంగా రిజల్ట్స్ కూడా తగ్గే అవకాశం ఉందని విద్యార్థులపై కూడా ఒత్తిడి పెరుగుతుందని పరీక్షలపై విద్యార్థుల్లో ఆసక్తి తగ్గి గ్యాప్ ను హాలిడేస్ ల భావిస్తే ప్రిపరేషన్ వృధా అయ్యే అవకాశం ఉందీ అని అన్నారు విద్యా సంవత్సరం మొదటి నుండి అన్ని పాఠశాలల్లో స్పెషల్ క్లాసులు,స్లిప్ టెస్టు సబ్జెక్టుల్లో వారిగా నిర్వహించి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేశారని రాజ్ కుమార్ అన్నారు 33 రోజులు పరీక్షలు నిర్వహిస్తే ఏప్రిల్ లో ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడతారని అందుకని ప్రభుత్వము వెంటనే స్పందించి టైం టేబుల్ ని సవరించి ఒక్కో పరీక్షకు ఒక్కరోజు గ్యాప్ తో 15 రోజుల్లో పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ని మార్చాలని రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## నాగారం సెరినిటిలో ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు

## స్వయం పరిపాలన దినోత్సవంతో అక్కటుకున్న విద్యార్థులు



కీసర, మేజర్ న్యూస్,(డిసెంబర్ 24)ః ప్రపంచ మానవాళి కి సేవాతత్పరతను, శాంతి నీ బోధించిన ఏసుక్రీస్తు బోధలు సర్వమానవాళికి ఆదర్శ ప్రాయమని సెరినిటి పాఠశాల ల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాగారం సెరినిటీ పాఠశాల ఆవరణలో క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంకు ముఖ్య అతిదిగా కీసర మాజీ జడ్పీటిసి ముప్పు రాంరెడ్డి హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను, తల్లి దండ్రులు ను, ఉపాధ్యాయులను ఎంత గానో ఆకట్టుకున్నాయి.

స్వయం పాలనాదినోత్సవం

విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యాబోధన చేయడం, పాఠశాల నిర్వహణ చేయడం. ఆనందోత్సాహాలతో, తమ పాత్రలలో ఇమిడిపోయి అందరిని ఆక్కటుకున్నారు. చిన్నతనంలోనే బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడం వలన భవిష్యత్ జీవనానికి బాగా ఉపయోగం గా ఉంటుందని పాఠశాల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. రోజంతా చిన్నారుల ఆటపాటలతో, ఆనందోత్సాహంగా పండుగ వాతావరణం లో జరిగాయి. కార్యక్రమాలలో పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రేమ.. ఐక్యత.. ఆనందానికి ప్రతీకగా జింగిల్ ఫెస్ట్

## కుటుంబంతో కలిసి పండుగను ఆస్వాదించిన పల్లవి విద్యార్థులు





కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కీసరలోని పల్లవి ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రాంగణంలో "జింగిల్ ఫెస్ట్" కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పాఠశాల చైర్మన్ మల్కా కొమరయ్య, డైరెక్టర్ సుషిల్ సారథ్యంలో అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ప్రిన్సిపాల్ డా. శ్రీలత చెన్నప్రగడ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొనడంతో పాఠశాల మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ ఆత్మను ప్రతిబింబించే ప్రేమ, ఆనందం, ఐక్యత సందేశాలు ప్రతి కార్యక్రమంలో స్పష్టంగా కనిపించాయి. ఉదయం ప్రత్యేకంగా నిర్వహించిన క్రిస్మస్ సమావేశంలో మాయాజాల ప్రదర్శన, బొమ్మలతో మాటల వినోదం, నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో తల్లిదండ్రులు కూడా పిల్లలతో కలిసి పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులే ఈ వేడుకల విజయానికి నిదర్శనంగా నిలిచాయి. ఉదయం పది గంటల అనంతరం ప్రధాన మైదానంలో పిల్లల వినోదోత్సవం నిర్వహించారు. ఇందులో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆటలు, గాలితో నింపిన వినోద పరికరాలు, బెలూన్లతో ఆటలు, కుండల తయారీ, ఒంటె సవారీ వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రులు కూడా ఈ వినోద కార్యక్రమాల్లో భాగస్వాములై పిల్లలతో కలిసి పండుగను ఆస్వాదించారు. దీంతో ఈ వేడుక ఒక కుటుంబోత్సవంలా మారింది. వినోదంతో పాటు సృజనాత్మకత, సామాజిక విలువలను విద్యార్థుల్లో నాటే దిశగా "జింగిల్ ఫెస్ట్" ఒక ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది. విద్యార్థుల సర్వాంగాభివృద్ధికి పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ చూపుతున్న కట్టుబాటుకు ఈ వేడుక మరో నిదర్శనంగా నిలిచి, క్రిస్మస్ ఆత్మను ప్రతిబింబించే స్మరణీయ కార్యక్రమంగా విజయవంతంగా ముగిసింది.

# విద్యార్థుల కల సహకారం

- సంతోషం వ్యక్తం చేసిన చెంగోల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు
- ఎన్నో సంవత్సరాలుగా పాఠశాలకు ఆటస్థలాలు లేక ఇబ్బందులు
- పట్టించుకోని చెంగోల్ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి చొరవతో పాఠశాల ఆవరణలో ఉన్న గుండ్లను తొలగించిన చెంగోల్ కాంగ్రెస్ యువ నాయకులు రాము యాదవ్





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః చెంగోల్ ప్రభుత్వ పాఠశాలలో గత 30 సంవత్సరాల నుండి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చి చదువుకోవడం జరుగుతుంది. విద్యార్థులకు ఆటస్థలం లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మా పాఠశాలకు మంచి రోజులు ఎప్పుడు వస్తాయో మా విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలము తో పాటు బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేందుకు గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు రాము గత సంవత్సరము నుండి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాఠశాల ప్రకటనలో పెద్దపెద్ద గుండ్లు ఉండడంతో విద్యార్థులకు ఆడుకోవడానికి ఆట స్థలము మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలపడంతో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో పిలిపించి మాట్లాడి పాఠశాలలో ఉన్న పెద్ద పెద్ద రాళ్లను తొలగించి విద్యార్థిని విద్యార్థులకు ఆట స్థలాన్ని రూపుదిద్దాలని తెలపడంతో హుటాహుటిన పంచాయతీరాజ్ అధికారులు మట్టి స్థలాన్ని పరిశీలించి కావలసిన నివేదికలను ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి సమర్పించడంతో నేటితో ఆరు నెలల్లోనే పెద్ద పెద్ద గుండ్లను తొలగించి ఆట స్థలం గా మార్చి పాఠశాలకు అప్పగించారు. దీనిలో ముఖ్య పాత్ర పోషించిన చెంగోల్ గ్రామ యువకుడు రాము ఎంతో ప్రయత్నానీ చేసి కళా సహకారం చేయడంతో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువకులు కృతజ్ఞతా భావం తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



చెంగోల్ కాంగ్రెస్ యువ నాయకులు రాము యాదవ్

# జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24)ః వికారాబాద్ జిల్లాలో వినియోగదారుల దినోత్సవం సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సివిల్ సప్లై ఆద్వర్యములో కలెక్టర్ కార్యాలయములో అవగాహనా సమావేశం నిర్వహించారు. " డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన సమర్థవంతంగా కేసులు పరిష్కారం" అనే కాన్సెప్ట్ రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించిందన్నారు. వినియోగదారుడు తనుతీసుకున్న వస్తువు కు డబ్బులు చెల్లించిన రసీదును తప్పక తీసుకోవాలని అన్నారు. వస్తువు పై నాణ్యతలో లోపం ఏర్పడితే కన్స్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ, డిసిఎస్ఓ, డిఎం, డిసిఓ ఇతర అధికారులు మరియు రేషన్ షాప్ డీలర్లు, ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్స్ పాల్గొన్నారు.




# అంకితభావంతో విధి నిర్వహణ చేయడం గర్వకారణం

**వికారాబాద్ జిల్లా ఐటీ సెల్, ఈ-కాప్స్ అధికారులను అభినందించిన ఎస్పీ స్నేహ మెహ్రా**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): .తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ అడిషనల్ డీజీపీ వి.వి. శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను వికారాబాద్ జిల్లా ఎస్పీ తి స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో సిసిటిఎన్ఎస (వెర్షన్ 1 - 2) సాఫ్ట్‌వేర్ వినియోగాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, డిజిటల్ సేవలను మరింత చేరువ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు వీరికి ఈ రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది.ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో జిల్లా ఐటీ హెడ్ కాన్స్టేబుల్ ఎం. కేశవులు, పిసి శివ శంకర్, పరిగి పోలీస్ స్టేషన్ ఈ-కాప్స్ కానిస్టేబుల్ బక్క రెడ్డి, మరియు యాలాల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సందీప్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సాంకేతికతను అందిపుచ్చుకుని, అంకితభావంతో విధి నిర్వహణ చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా కోరారు.



# టిడబ్ల్యూజేఎఫ్ పేరు వాడితే చర్యలు తప్పవు...

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గణేశ్, సైదులు హెచ్చరిక**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేశ్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 24): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్‌కు సంబంధంలేని వ్యక్తులు అక్రమంగా యూనియన్ పేరును వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని టిడబ్ల్యూ_జేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేశ్, మైల సైదులు హెచ్చరించారు. బధవారం షాద్‌నగర్ పట్టణంలో షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘువేందర్ గౌడ్, కార్యదర్శి నరేశ్‌ల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్లూజేఎఫ్) జర్నలిస్టు సంఘం పేరును ఇటీవల కొంత మంది తప్పుగా వాడుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు. సామాజిక మాద్యమాలలో టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపకులమని ప్రకటనలు చేస్తున్నారని ఇది పూర్తిగా అవాస్తవమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పేరుతో నిబంధనలకు లోబడి సంఘం స్థాపించడం జరిగిందన్నారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఏడాది ముందే తెలంగాణ ప్రాంతంలో టిడబ్లూజేఎఫ్‌గా రూపాంతరం చెంది విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపకుడి పేరుతో సంఘం పేరును తప్పుదోవ పట్టించే విదంగా చలామణి అయ్యే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏనాడో స్థాపించిన యూనియన్‌ను రంగారెడ్డి జిల్లాలో తామే స్థాపించినట్లుగా ప్రకటనలు చేయడం సరికాదన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఇటీవల టిడబ్ల్యూజేఎఫ్ మహాసభలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు.

ఆ సమావేశంలోనే నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా పౌరసంబందాల అధికారితో పాటు జిల్లాలోని జర్నలిస్టులు హాజరయ్యారన్నారు. ఒక క్రమ పద్దతిలో కొనసాగుతున్న టిడబ్ల్యూజేఎఫ్ సంఘానికి వ్యతిరేఖంగా, కొందరు జర్నలిస్టులను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విదంగా రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపకుడిగా చలామణి అయ్యేలా నకిలీ పద్దతి మార్చుకోకపోతే జర్నలిస్టులు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గట్టేగాని తండా సర్పంచ్ కేతవత్ హీరి బాయి



బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): కోస్గి లోని ఓ ఫంక్షన్ హాల్ నిర్వంచిన సర్పంచ్ ల సమ్మేళనం లో గట్టేగాని తండా సర్పంచ్ కేతవత్ హీరి బాయి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందారు.

# సర్పంచ్ నవీన్‌ను సన్మానించిన మున్నూరు కాపు సంఘం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు24): మహేశ్వరం నూతన సర్పంచ్ మునగాపాటి నవీన్‌ను బుధవారం మున్నూరుకాపు సంఘము ఆధ్వర్యంలో మున్నూరు కాపు భవన్‌లో అధ్యక్షులు గాజుల చంద్రయ్య సర్పంచ్ మునగపాటి నవీన్, వార్డు సభ్యుడు వీరి బాబుని శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో చిపిశెట్టి శ్రీశైలం,చిపిశెట్టిసేవక్ ఆయిళ్ళ శ్రీరాములు, చిపిశెట్టిరాజు ,వణంపల్లి కృష్ణ , ఆకుల ఇంద్రయ్య ,గాజుల యాదయ్య ,గాజుల శ్రీనివాస్,గాజుల చిన్న యాదయ్య , ఆయిళ్ళ మల్లేష్,చిపిశెట్టి రవీందర్ ,చిపిశెట్టి మల్లేష్ ,తోటబాయి శేఖర్ ,ఆకుల రాఘవేందర్.ఆకుల ప్రవీణ్ ,గాజుల రాజు, ఆయిళ్ళ శ్రవణ్ , ఆయిళ్ళశ్రీకాంత్,మామిడి హనుమంతు ,మామిడి రాము పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగను శాంతి సౌహార్దాల మధ్య జరుపుకోవాలి

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబరు 24): యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలు, శాంతి?సౌహార్దాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆయన హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జన్మదినానికి ప్రతీకగా నిలిచే క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఎంతో పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు.యేసుక్రీస్తు కరుణామయుడు, దయామయుడుగా మానవాళికి మార్గదర్శనం చేసిన మహానుభావుడని వజ్రేష్ యాదవ్ అన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండాలని యేసుక్రీస్తు మానవాళికి బోధించారని గుర్తు చేశారు.ఈ విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ఆకాంక్షించిన ఆయన, మేడ్చల్ జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఖబ డ్డీజూనియర్స్ లో ప్రతిభ చూపిన రమ్య శ్రీ ని సన్మానించిన బీజేపీ నేతలు

**▶▶ రమ్యశ్రీ నేషనల్ క్యాంప్ కు ఎంపిక కావడం గర్వకారణం ▶▶ బీజేపీ నేత రమేష్ కుమార్ వెల్లడి**

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): తాండూరు నియోజకవర్గం యాలల మండలం పగిడ్యాల గ్రామానికి చెందిన బీజేపీ నేత బ్యాగారి హన్మంతు కుమార్తె రమ్య శ్రీ కబడ్డీ జూనియర్స్ విభాగంలో ప్రతిభ చూపి నేషనల్ క్యాంప్ కు ఎంపికైన్నారు రమ్య శ్రీ ప్రస్తుతం షాబాద్ లోని బీసీ వెల్ఫేర్ పాఠశాల లో పదవ తరగతి చదువుతుంది ఈ మేరకు బుధవారం నాడు బీజేపీ జాతీయ కార్య వర్గ సభ్యులు ఉప్పరి రమేష్ కుమార్ తో పాటు బీజేపీ పార్టీ నేతలు బధ్రు తదితరులు వారి గ్రామానికి వెళ్లి అభినందించి సన్మానం చేశారు ఈ సందర్భంగా బీజేపీ నేత రమేష్ కుమార్ మాట్లాడుతూ రమ్య శ్రీ నేషనల్ క్యాంప్ కు ఎంపిక కావడం అభినందనీయం అని అన్నారు మున్ముందు మరింత ఉన్నత స్థానానికి ఎదుగాలి అని పేర్కొన్నారు. అందరికీ మంచి పేరు తేవాలి అని రమేష్ కుమార్ పేర్కొన్నారు.




# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): మణికొండ మున్సిపల్‌లోని స్థానిక క్రైస్తవులు అంతా కలిసి మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి నివాసంలో కేక్ చేసి ఘనంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పులకుమార్, నాయకులు శివగంగ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుక సంతోషంగా జరుపుకోవాలి

హయత్ నగర్, మేజర్ న్యూస్: రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రజ నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక పను చేసి పోలీస్ స్టేషన్లో జరుపుకునే పరిస్థితి తీసుకురాకూడదంటూ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. బుధవారం రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పబ్బు, రిసార్ట్ మరియు హోటల్స్ యాజమాన్యంతో సమావేశమైన కమిషనర్ సుధీర్ బాబు డిసెంబర్ 31 ఈవెంట్ లో తీసుకోవలసిన జాగ్రత్త పర్మిషన్లపై అవగాహన కల్పించారు. ఎవరైనా సెలబ్రిటీలని సినీ ఆర్టిస్ట్ లని కార్యక్రమాలకు ఆహ్వానిస్తే ముందుగా సమాచారం ఇవ్వాలని వారికి తగ్గట్టుగా ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు. న్యూ ఇయర్ వేడుకలలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడ్డ, డ్రగ్స్ లాంటివి వినియోగించిన ఆర్గనైజర్లు కూడా బాధ్యులవుతారని హెచ్చరించారు.

## విజయవంతంగా కొనసాగుతున్న ఐక్యతా ఫౌండేషన్ కంటివైద్య శిబిరం

▶▶ గత నాలుగురోజులుగా 1486 మందికి ఉచితంగా కంటిపరీక్షలు, 950మందికి పైగా కంటి అద్దాల పంపిణీతో పాటు కంటి శుక్లాలతో బాధపడుతున్న 90మందికి ఆపరేషన్లకు ఎంపిక ▶▶ ఖరీదైన ఆధునిక కంటివైద్యాన్ని ఉచితంగా అందజేస్తున్న సుంకిరెడ్డి సేవలను కొనియాడుతున్న వివిధ గ్రామాల ప్రజలు



మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 24): మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్హాల్లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారిచే ఈనెల 21 నుండి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యం విజయవంతంగా కొనసాగుతోంది. గత నాలుగు రోజులుగా ఈ శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు సమీప ప్రాంతాలకు చెందిన 2200 మంది ప్రజలు హాజరుకాగా 1486 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 950మందికి పైగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. అదేవిధంగా కంటి శుక్లాల సమస్యతో ఇబ్బంది పడుతున్న 90మందిని గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించడానికి ఎంపికచేశారు. ఈ సందర్భంగా



నాలుగవరోజు శిబిరంను మాడ్గుల తహసీల్దార్ వినయ్సాగర్, ఎంపిడిఓ విజయలక్ష్మిలు సందర్శించి ఐక్యతా ఫౌండేషన్ ద్వారా పేదలకు అందిస్తున్న ఉచిత కంటి వైద్యాన్ని పరిశీలించి సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ మండల ఇంచార్జ్ సూధిని జైపాల్రెడ్డి, సభ్యులు నాగిల్ల శివ, రచ్చ శ్రీరాములు, యాదయ్య, రఘు, రాఘవేందర్యాదవ్, శ్రీపతి, శేఖర్, శ్రీను, ఎరుకలి శివ, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సోదరభావంతో మెలగాలి

–స్కూల్ చైర్మెన్ అత్తెల్లి శశిపాల్రెడ్డి



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 24) ః విద్యార్థులు సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మెన్ అత్తెల్లి శశిపాల్రెడ్డి అన్నారు. పామెన వార్డు శివారులోని ని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పండుగలు కులమతాలకతీతంగా జరుపుకుంటే స్నేహసంబంధాలు మెరుగుపడుతాయని తెలిపారు. క్రిస్మస్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. క్రైస్తవులందరూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ రెహానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## హైదర్ షాకోట్ గౌతమ్ మోడల్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్ గౌతమ్ మోడల్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యం. చిన్నారులు ఏసుక్రీస్తు పుట్టిన నాటకాన్ని చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ... గౌతమ్ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని మతాల సారాంశాన్ని తెలియజేయడంతో పాటు. వాటిలోని నీతిని బోధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ గజ్రే, వినోద్ చౌగ్లె, అశోక్ గజ్రే, రామ్ సింగ్, ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి

భారత రాజకీయాలకు అజరామర కీర్తి తీసుకొచ్చిన మాజీ ప్రధాని



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా రేపు ఉదయం 9 గంటలకు గుర్రం గూడ చౌరస్తా వద్ద అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి నిర్వాహకులు తెలిపారు. దేశాభివృద్ధి, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలకు జీవితాంతం అంకితమైన మహానేత అటల్ బిహారీ వాజ్పేయి సేవలను స్మరించుకునే ఈ కార్యక్రమంలో గుర్రం గూడ ప్రాంత భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువతకు స్ఫూర్తినిచ్చిన అటల్ జీ ఆశయాలను గుర్తుచేసుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించుకుందామని బడంగ్ పేట్ సర్కిల్ బిజెపి మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మా రెడ్డి పిలుపునిచ్చారు.

## మైసిగండి సర్పంచ్, ఉపసర్పంచ్లను సత్కరించిన ఫీల్డ్ అసిస్టెంట్లు



కడ్తాల్, మేజర్న్యూస్ (డిసెంబర్ 24):కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతి నూతన సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్లాల్ నాయక్, ఉపసర్పంచ్ కేతావత్ హీరాసింగ్ నాయక్లను బుధవారం ఉపాధిహామి క్షేత్రసహాయకుల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట సర్పంచ్, ఉపసర్పంచ్లను వారు పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు సుమన్, బుజ్జి, ఛత్రు, తులసీరాం, ఫీల్డ్ అసిస్టెంట్లు కె. శ్రీను, పి. శ్రీను, కె. రమేష్, వెంకటేష్, యాదగిర, సత్తయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

★ఆరవ వార్డు సభ్యులు బొక్క శేఖర్రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్): వార్డు ప్రజలు నాపై నమ్మకంతో వార్డు సభ్యునిగా గెలిపించినందుకుగాను వార్డు అభివృద్ధి పథంలో నిలుపుతానని ఆరవ వార్డు సభ్యులు బొక్క శేఖర్రెడ్డి అన్నారు. బుధవారం మేజర్ న్యూస్తో తెలుపుతూ... కొతూర్తు గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యంతో కావడంతో 6 వ వార్డు అన్ని రంగాలలో ముందుకు తీసు కెళ్తానని పేర్కొన్నారు. వార్డులో మౌళిక వసతుల కల్పనతో పాటు నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. నాకు అండగా నిలబడి వార్డు సభ్యునిగా గెలిపించిన ప్రజలకు ఋణపడి ఉంటానని శేఖర్రెడ్డి తెలిపారు.

## బాలాపూర్లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాంగ్రెస్ నేత చిగిరింత నరసింహారెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24):మహేశ్వరం నియోజకవర్గంలోని జీ హెచ్ ఎం సీ బాలాపూర్ డివిజన్లో వరికుప్పల శివ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ఘనత చేకూర్చారు. ఈ సందర్భంగా చిగిరింత నరసింహారెడ్డి మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి బోధించిన శరణాగతి, సమానత్వం, నియమ నిష్ఠల మార్గం ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి నామస్మరణ, భజనలు, హారతులతో బాలాపూర్ ప్రాంతం భక్తి మయంగా మారింది. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ నిర్వహించారు.

## మాడ్గుల తహసీల్దార్, ఎంపిడిఓలకు అప్పారెడ్డిపల్లి సర్పంచ్ సత్కారం



మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 24):మాడ్గుల మండల తహసీల్దార్ వినయ్సాగర్, ఎంపిడిఓ విజయలక్ష్మిలను బుధవారం అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాస సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, నాయకులతో కలిసి మండల అధికారులను ఆయన శాలువాలతో సత్కరించి అప్పారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రహదారులు, ప్రజలకు మౌళిక వసతుల కల్పన, భూసంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపాలని సర్పంచ్ సత్యనారాయణ కోరారు. అనంతరం తహసీల్దార్ వినయ్సాగర్ సర్పంచ్ సత్యనారాయణను శాలువాతో సత్కరించి అభినందించారు.

సూర్య
10
గురువారం
25 డిసెంబర్ 2025

# రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల ఫోరం కార్యదర్శిగా బద్య చౌహన్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24) రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్య చౌహన్ ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్ నాంపల్లి టీజీవో భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఎన్నికల అధికారులు కృష్ణ యాదవ్, రామారావు ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా లక్ష్మణ్ గౌడ్, కార్యదర్శిగా చంద్రశేఖర రావు, సంయుక్త కార్యదర్శిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐ బద్య చౌహన్ చెప్పారు. అనంతరం అదనపు కమిషనర్ సురేష్ రాథోడ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించినట్లు ఆయన వివరించారు.

# మహేశ్వర మహాపిరమిడ్‌లో ఘనంగా ధ్యాన మహాయాగం

▶▶ ఈనెల 31వరకు కొనసాగే ధ్యానమహాయాగానికి దేశ పెద్ద సంఖ్యలో తరలివస్తున్న ధ్యానులు

▶▶ ధ్యానులను ఆకట్టుకుంటున్న బ్రహ్మర్షి పత్రీజీ వీడియో ఆధ్యాత్మిక సందేశాలు






కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి సమీపంలోని మహేశ్వర మహాపిరమిడ్‌లో ధ్యాన మహాయాగం ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతియేటా డిసెంబర్ 31 వరకు కొనసాగే ఈ ధ్యాన కార్యక్రమాలకు దేశ నలుమూలల నుండి ధ్యానులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ క్రమంలో పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు, ప్రపంచ ధ్యానగురువు బ్రహ్మర్షీ సుభాష్ పత్రీజీ బ్రహ్మర్షి పత్రీజీ వీడియో ఆధ్యాత్మిక సందేశాలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా కళాకారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా తన సంగీత నాధ్య ధ్యానంతో ధ్యానులను విశేషంగా అలరిస్తున్న సంగీతకళాకారుడు సంజయ్ సింగి బృందాన్ని ఘనంగా సన్మానించారు.అదేవిధంగా పత్రీజీ ధ్యాన మహాయాగంలో పీఎంసీ న్యూఇయర్ క్యాలెండర్‌ను మాస్టర్ శ్రేయన్స్ దాగా చేతుల మీదుగా ఆవిష్కరించారు. 8 సంవత్సరాల పీఎంసీ చరిత్రపై రూపొందించిన పీఎంసీ సావనీర్ ను ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. ధ్యానమాతృత్వం పుస్తకం సంగీతకళాకారుడు సంజయ్ కింగి ఆవిష్కరించగా, పత్రీజీ ధ్యానమృతం పుస్తకాన్ని విజయభాస్కర్ రెడ్డి విడుదల చేసారు. బాలవికాస్ సాంగ్ ను ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఫౌండర్ బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ పి.చంద్రశేఖర్, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధికి పాటుపడాలి

▶▶ బిజెపి మండల ఉపాద్యక్షులు సిద్దన్నగారి వెంకట్ రెడ్డి ▶▶ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు : వెంకట్ రెడ్డి





మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24) : మండలంలోని నోముల గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామాభివృద్ధికి పాటుపడాలని బిజెపి మండల ఉపాద్యక్షులు సిద్దన్నగారి వెంకట్ రెడ్డి కోరారు. నోముల గ్రామ సర్పంచ్‌గా బత్తుల శృతి కరుణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ దండేట్కర్ దుర్గ ప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. ప్రజలు నిత్యం ఎదుర్కొనే తక్షణ సమస్యల పరిష్కారంలో పంచాయతీ పాలకవర్గం ముందుండి పనిచేయాలని సూచించారు. గ్రామంలో ఉపసర్పంచ్ ఎన్నికకు సహకరించినా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సిద్దన్నగారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కపల్లి 8వ వార్డులో నీటిసమస్య తీర్చిన నూతన సర్పంచ్

▶▶ గత కొంతకాలంగా నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు సర్పంచ్‌కు కాలనీవాసుల వినతి

▶▶ తక్షణమే స్పందించి నూతన బోర్‌మోటార్‌ను అమర్చిన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డికి కాలనీవాసుల కృతజ్ఞతలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామపంచాయతి 8వ వార్డులో గతకొంత కాలంగా నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు నూతన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డికి విన్నపించడంతో తక్షణమే స్పందించిన సర్పంచ్ గ్రామపంచాయతి నిధులతో నూతన బోర్‌మోటార్‌ను అమర్పింపజేశారు. ఈ మేరకు బుధవారం ఉప సర్పంచ్ తోలు రవీందర్,పాలకవర్గసభ్యులు, కాలనీవాసులతో కలిసి సర్పంచ్ బోర్‌మోటార్‌ను ప్రారంభించడంతో కాలనీవాసులంతా ఆనందం వ్యక్తం చేస్తూ నూతన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కపల్లి 8వ వార్డు సభ్యులు అదిమల్ల సుహాసిని శివ, 7వ వార్డుసభ్యులు సీత శివ, 9వ వార్డు సభ్యులు యాచారపు అరవింద్‌గౌడ్, 3వ వార్డుసభ్యులు మొగిల్ల ప్రేమలత బిక్కయ్య, 6వ వార్డు సభ్యులు సీత రాధమ్మ ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు సీత బిక్కయ్య కాలనీవాసులు, గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు మహ సభలను విజయవంతం చేయండి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24) వరంగల్ జిల్లా కేంద్రంలో జనవరి 5, 6, 7 తేదీలలో నిర్వహించే పిడి ఎస్ యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ కోరారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాసభల పోస్టర్ ను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పై, స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, వసతి గృహాల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సైంటిఫిక్ ఎడ్యుకేషన్ కోసం, సమాజ నిర్మాణం కోసం సంఘం పనిచేస్తుందని వివరించారు. మహాసభలకు మేధావులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కార్తీక్, వంశీ, విశాంత్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గాలు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**– రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు గ్రామాల అభివృద్ధి కి చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం ఆమనగల్లు మండలం సీతారాంనగర్ తాండ గ్రామ నూతన సర్పంచ్ సరిత, వార్డు సభ్యులు అనిల్, లక్ష్మణ్, రోజా, జైపాల్ లు బాధ్యతలు స్వీకరించి గోలి శ్రీనివాస్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన వారిని సన్మానించి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయకులు పంతు నాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

## బస్టాండ్ లో దొంగతనాల నివారణకు చర్యలు – డిఎం సుభాషిని



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ఆమనగల్లు బస్టాండ్ లో దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషిని చెప్పారు. ఇటీవల బస్టాండ్ లో దొంగతనాలు జరుగుతున్నాయని అందిన సమాచారం మేరకు బుధవారం ఆమె ఆమనగల్లు బస్‌స్టాండ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చోరీల నివారణకు ఆర్టీసీ ద్వారా ఒక సెక్యూరిటీ గార్డు తో పాటు ఒక ఏడిసి, ట్రాఫిక్ గైడ్, కార్గో సిబ్బంది ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో ఉండే పర్యవేక్షిస్తారని వివరించారు. పోలీస్ శాఖ నుండి చోరీ ల నివారణకు బస్టాండ్ లో అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆమనగల్లు సిఐ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె వివరించారు. పోలీసుల తరచు బస్టాండ్ లో పెట్రోలింగ్ నిర్వహించాలని ఆయన ను కోరినట్లు చెప్పారు. బస్టాండ్ లో చోరీ ల నివారణ కు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు.

సూర్య
11
గురువారం
25 డిసెంబర్ 2025

## గాయత్రీ నగర్‌లో రెక్స్ యూనిక్స్ మెన్ సెలూన్ ప్రారంభం

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జీహెచ్ఎంసీ పరిధిలోని గాయత్రీ నగర్లో గణేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెక్స్ యూనిక్స్ మెన్స్ సెలున్ ? పార్లర్ ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇలాంటి చిన్నతరహా వ్యాపారాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, స్థానిక ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడతాయని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ప్రతి యువకుడు విజయాన్ని సాధించగలడని, ప్రభుత్వం కూడా స్వయం ఉపాధి కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇస్తుందని పేర్కొన్నారు.ఆధునిక సదుపాయాలతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ సలూన్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,అర్కల భూపాల్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,మదారి రమేష్,లక్ష్మణ్ ముదిరాజ్,సిద్దాల అంజయ్య తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.



# పదవి లేకపోయిన ప్రజాసేవ మరువను -సర్పంచ్ అభ్యర్థి మొలుగు అర్జున్

### -బండరావిరాల గ్రామ ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు

### - ఏ కష్టం వచ్చిన ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా




అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 24) : పదవి లేకపోయిన ప్రజాసేవను మరువనని బండరావిరాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి మొలుగు అర్జున్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి పాలైన అర్జున్ బుధవారం తన మనోభావాలను సూర్య ప్రతినిధితో పంచుకున్నారు. ఇండిపెండెంట్‌గా సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనకు అండగా నిలిచిన గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యర్థులు తనను ఓడించేందుకు ఎన్నో కుట్రలు చేసి, మద్యం, డబ్బును ఎరగా చూపిన తమ అభిమానంతో ఓటు వేశారన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తాను ఓడిపోయిన ఒంటరి పోరాటం చేసి ప్రజల మనసును చూరగొన్నానన్నారు. తన శక్తి సామర్థ్యాల పై నమ్మకంతో, నన్ను నమ్మి ఓటువేసి తమ ప్రేమను చూపిన 548 మంది ఓటర్ మహాశయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో తన వెంట నడిచిన శ్రేయోభిలాషులకు, బంధు మిత్రులకు, మిత్రులకు పాదాభివందనాలు తెలుపుతున్నానన్నారు.ఇండిపెండెంట్ అభ్యర్థికి ప్రజలు ఇచ్చిన మద్దతు గ్రామ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం అన్నారు. ఓటమికి కుంగిపోకుండా ప్రజలు తనకు ఇచ్చిన మనోధైర్యంతో ఏ కష్టం వచ్చిన ఓ సేవకుడిగా పనిచేస్తానన్నారు. ఎందరు పోటీ చేసిన గెలిచేది ఒక్కరేనని, రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం అన్నారు. ఓటమి అంటే, మనల్ని మనం గెలిచే ఒక గొప్ప అవకాశం అన్నారు. తనతో పాటు ఓటమిపాలైన తోటి అభ్యర్థులు బంగారి నర్సింగ్ రావ్, అవుషపురం మల్లేష్ కు ఆయన అభినందనలు తెలిపారు. గ్రామ సేవకై వారు వేసిన ముందడుగు తీరు ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి విజయ్ కుమార్ కు, వార్డ్ మెంబెర్స్ కు అలాగే తన ప్యానల్ వార్డ్ అభ్యర్థి ఐన నేమురగోముల మహేష్ కు ఆయన అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి లో నూతన పాలకవర్గం పార్టీలకు అతీతంగా సమిష్టి భాగస్వామ్యంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్నికలప్పుడు తప్ప గెలిచాక రాజకీయాలు చేయకుండా నూతన పాలక వర్గం ప్రజలు అధికారుల సమన్వయంతో గ్రామాభివృద్ధి పై దృష్టి సారించాలని ఆయన సూచించారు. గెలిచినా - ఓడిన మీ ఇంటి బిడ్డగా మీలో ఒకడిగా ఉంటానని మాట ఇస్తూ తనను నమ్మి ఓటు వేసి మద్దతిచ్చిన వారందరికీ ఆయన మరొక్కసారి ధన్యవాదములు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికై పాటు పడుతూ కలిసి నడుస్తూ ఐక్యత చాటుకుందామన్నారు. సదా గ్రామ సేవకై మీ ఇంటి బిడ్డ మొలుగు అర్జున్ అంకిత భావంతో పనిచేస్తానన్నారు.

# వికలాంగురాలికి ట్రై సైకిల్ అందజేసిన మాజీ మంత్రి, సబితా ఇంద్రారెడ్డి

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసీ సబితా రెడ్డి





బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): జీహెచ్ఎంసీ మీర్ పేట్ ప్రాంతంలోని లెనిన్ నగర్ మురళీకృష్ణ నగర్‌లో నివాసముంటున్న ఏ. చంద్రకళ భర్త నరేందర్ అంగవైకల్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ విషయం తెలుసుకొని, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ని అర్జీ ద్వారా సహాయం కోరారు.వారి విజ్ఞప్తికి మానవీయ స్పందన తెలిపిన సబితా ఇంద్రారెడ్డి తక్షణమే ట్రై సైకిల్ మంజూరు చేసి స్వయంగా బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రకళకు ధైర్యం చెప్పిన ఆమె, అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని భరోసా కల్పించారు.ప్రజా ప్రతినిధిగా సమస్యలపై వెంటనే స్పందిస్తూ, పేదలు, వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న సబితా ఇంద్రారెడ్డి సేవలను స్థానికులు అభినందించారు. అదేవిధంగా సిద్ధాల అంజయ్య నేతృతంలో నిరుపేద కుటుంబానికి సీఎం రిలీఫ్ చెక్కును ఎమ్మెల్యే సబితా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్,మదారి రమేష్, జిల్లా విజయ్ కందుకూరు అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్,మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ బడంగ్‌పేట్ పాఠశాలలో అద్భుతంగా క్రిస్మస్ వేడుకలు

### విద్యార్థుల నాటకాలు, గీతాలు, శాంతి సందేశాలతో సందడిగా కార్యక్రమం

బాలాపూర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 24): బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ హై స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల లైట్లు, క్రిస్మస్ అలంకరణలతో అందంగా ముస్తాబు చేయగా, విద్యార్థులు ఎరుపుతెలుపు దుస్తులు ధరించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఏసుక్రీస్తు జనన దృశ్యాలను ప్రతిబింబించే నాటకంను అద్భుతంగా ప్రదర్శించారు. అలాగే జింగిల్ బెల్స్ పాటలు, మధురమైన క్రిస్మస్ గీతాలు, నృత్యాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. శాంతి క్లాస్ విద్యార్థుల ప్రత్యేక ప్రవేశం ప్రేక్షకులను ఆకట్టుకొని విద్యార్థుల ఆనందాన్ని రెట్టింపు చేసింది.వేడుకల్లో పాల్గొన్న లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బైర్ల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు,ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, ఐక్యత, కరుణ, శాంతి సందేశాలను ప్రపంచానికి చాటే మహత్తర పండుగగా వారు పేర్కొన్నారు. వేషధారణ పోటీలు, బహుమతులు, రంగురంగుల లైట్ల మెరుపులు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇన్‌చార్జ్ రేఖా సాగర్,



ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకలు సంతోషం, స్ఫూర్తి, స్నేహభావంతో ముగిశాయి.

### క్రీడాలతో యువత ఆరోగ్యంతో పాటు శారీరక ధృఢత్వం కలిగి ఉంటారు

### మాజీ కౌన్సిలర్,ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 24) : తుర్కయంజాల్ సర్కిల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభం అయింది.ఈ కార్యక్రమానికి తుర్కయంజాల్ మాజీ 22వ వార్డు కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ఐలయ్య కాసేపు బ్యాట్ పట్టి యువతతో పాటు సిక్స్ ల్ కొడుతూ హల్ చల్ చేశారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తితో మెలగాలని,క్రీడాల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయినవారు నిరుత్సాహ పడకుండా గెలిచేందుకు కృషి చేయాలన్నారు.క్రీడాలతో యువత ఆరోగ్యంతో పాటు శారీరక ధృఢత్వం కలిగి ఉంటారని అన్నారు.తుర్కయంజాలు యువత ఏర్పాటు చేసిన టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు జాజుల బాలకృష్ణ, భీమగొని మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

### ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24) : గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని చిన్నరావిరాల గ్రామ సర్పంచ్ బాలకిషన్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని చిన్నరావిరాల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం గ్రామంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తహసీల్దార్ కార్తీక్‌రెడ్డి, ఎంపీవో మధుసూదన చారిలు హాజరయ్యారు. ముందుగా సర్పంచ్ బాలకిషన్ గౌడ్ ప్రమాణస్వీకారం చేయగా.. ఉపసర్పంచ్ సద్దుపల్లి శ్రీరిష శివారెడ్డి, వార్డు మెంబర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి.. గ్రామానికి మరింత అభివృద్ధి చేసి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముందుగా గ్రామంలో ఉచితంగా నీటి అందిస్తానని అన్నారు. అదే విధంగా దేవాలయను కూడా నిర్మిస్తానని అన్నారు. సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కిష్టయ్య, వెంకటేశ్, కందాడి లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవనీత తదితరులు పాల్గొన్నారు.

### జిల్లేడు గ్రామంలో గ్రామపంచాయతీ పాలకమండలి పారిశుధ్య కార్యక్రమం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: ( డి శం బర్: 24): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పాలక మండలి బుధవారం నాడు ఉదయం గ్రామములో జే సి బీ సహాయంతో నూతనసర్పంచ్ బెక్కెము మౌనిక శశిధర్, ఉపసర్పంచ్ పెద్దన్నగారి అనిత, వార్డు సభ్యులు కలసి గ్రామములో పారిశుద్ధ కార్యక్రమము చేపట్టడం జరిగింది అని సర్పంచ్ మౌనిక శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కావాలి సంధ్య వెంకటేశ్, మద్దూరి రజిత మహేశ్, పొట్టి అనిల్, మసు ల సత్యయ, ఈ లిటం కిష్టయ్య, ఇలిటం ఏల్లేశ్వర్ర్, ఈ. ఈ. రాజన్న, కావాలి పుల్లయ్య, కావాలి యాదయ్య, కావాలి ప్రభాకర్, కావాలి సత్యాయ్య, మొగిలి యదాగిరి, దోమ భరత్ కుమార్, ఎంగన్న బాలయ్య, ఏ. కృష్ణయ్య, చిట్యాల జంగయ్య, పుల్లగారి చెంద్రయ్య, మాల రాజు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.